చిన్న కథ:

# "కుక్కలు ఇంకా మొరుగుతున్నాయి"

రచన: "కేరా"

సరిగ్గా క్రిందటి సంక్రాంతి పండుగ రోజున జరిగిన సంగతి. జీవితంలో, సంక్రాంతి పేరు వినంగానే, యీ సంఘటన తప్పకుండా జ్ఞాపకం వచ్చి తీరుతుంది—ఎంత మర్చిపోదామన్నా—ఎన్ని ప్రయత్నాలు చేసినా—ఊహూ మరచిపోలేను. బాగా ఆకలివేసిన వాడికి మాంచి భోజనం, జీవితంలో ధక్కా మొక్కీలు తిన్నవాడికి సుఖపురోజుల స్వప్నం—అలాంటిదే జీవితంలో నాకు యీ సంఘటన కూడా.

పగలల్లా ఒక్కడినీ ఎవరికంటా పడకుండా తిరిగాను. ఒకవేళ కనపడ్డానా — ఆనాటి నా ప్రయత్నం అంతా వృధా అన్నమాటే. ఊరిలో చిన్న కుర్రాడి దగ్గరనుంచి నన్ను యెరిగున్నవాళ్లే. నెమ్మదిగా నా సంగతి చేరవలసిన చోటికి చేరిందంటే—ఇక వేరే అడగట మెందుకు?

అయ్యరు హోటల్లో, కూరగాయల గదిలో నా నివాసం నాలుగు విల్స్ పెట్టెలు, మూడు అర కప్పుల కాఫీ, యీ ఏకాంత దేవతకు దేవతార్చన.

కిటికీలో నుంచి చూస్తున్నా — ఆ అమ్మాయి జార్జెట్ రవిక వైపే అసమానం చూస్తూ, ప్రకాశం కూడా చూడాలని తొందరపడుతోంది. ప్రకాశం ఉద్దేశ్యం ప్రకారం—వాడికి అంతిమ ఫలితం, ఆ అమ్మాయితోటి అవసరం, కావాలి కాని, యీ రవికలు, ఆ బట్టల షోకు వాడి కెందుకు?

పార్కులో రేడియోలో, యుద్ధపు వార్తలు తెలుగులో వినపడుతున్నాయి. ఏడున్నర అయి వుంటుంది. ఇంకొకసారి లేచి, భోజనంచేసి చూసాను—ఇప్పుడు గిరిజ దగ్గరకి పోతే — అబ్బే యింకా అందరూ తిరుగుతూనే ఉంటారు.

ఇంకో సిగరెట్టు దమ్ముతో కూరగాయల గదిలో కూలబడ్డా. నరసయ్య చిన్న నవ్వు నవ్వి వెళ్లిపోయాడు. జోగారావు వచ్చాడు......

"ఇంకా కార్యసాధనకు పూనుకోరా జీవా" అంతా కోలాహలం. నా స్థితిలో ఉంటే వాడికి తెలిసొచ్చును, కష్ట సుఖాలు ఏమనుకుంటే ఏం లే...వాడిది రాజా బ్రతుకు.

పది అయిందనుకుంటా. తాతయ్య వేసుకునే కోటు, తలకు మఫ్లర్ చుట్టుకుని సందు మొగల్లోకి వచ్చా. అనుకున్న విధంగా జోగారావు అక్కడి వాడి గదిలో బైఠాయించాడు.

పక్క యింటిలో చిన్ని కంఠం వినపడుతోంది...ఎందుకో ఆ రుసరుసలు...పాపం... అరే...జయరాం బ్రతిమాలుతున్నాడే...బ్యాంకు మేనేజరుగారి అల్లుడు...ఏం మాటలు చెప్పేవాడని..."ఇటువంటి అల్లరి చిల్లరి రకాన్ని చూస్తే


ఆభరణములే మీభాగ్యం

నాణ్యమైన పనితనము! సరసమైన ధర!




నమ్మకమైన వెండి, బంగారు నగల వర్తకులు

(Wholesale & Retail)

జి. నంబెరుమాళ్ల శెట్టి,

స. ర. చక్రపాణి నాయుడు & కో

40-41, చైనాబజారు రోడ్, మద్రాసు.

Phone: 2135 Tel: Silverware

(బయటూరి ఆర్డరు వెంటనే గమనింపబడును.)

తినకు వళ్ళు మంటలు" మొత్తానికి చిన్ని బలేశోకరా తినిపించింది. "తుమ్ ధన్యహో చిన్నీ."

సీతాయి గుమ్మంలోకివచ్చి చూసింది. బాప్ రే.

"ఎప్పుడు రావటం సాధూ."

"ఇస్, మాట్లాడకు" లోపలికి సీతాయిని లాక్కుపోయా. తలుపు గడియ తనే వేసింది. మొగం మీది చెమట తుడుచుకునీ "సీతాయ్, నాకు ఒక సాయం చేస్తావ్ ?" అన్నా.

తనుచెప్పిన ఏపని చెయ్యలేదన్నట్టుగా చూసింది.

"గిరిజ ఏం చేస్తోంది."

"వాళ్ళ అక్కయ్య నానా బాధలూ పెడుతోంది. కాని గిరిజ...ఎంతమాత్రం ఒప్పుకోలా నీకోసమే చూస్తోంది" అంది సీతాయి.

ఇప్పుడు వెళ్ళవచ్చా."

"ఆ" దొడ్డిదారి వైపు బయలుదేరి వెళ్ళా. గిరిజ యింటిలోనుంచి లాంతరు వెలుతురు వీధిలో పడుతోంది. అరుగువారనే నిలబడ్డాను.

"పిచ్చి పిచ్చి వేషాలు వెయ్యకు...నా దగ్గర యిటువంటి...పనికిరావు" సుబ్బులు, గిరిజ అక్క అంటోంది. పందిళ్ళాక్క నారాయణ నవ్వుతున్నాడు. గిరిజ ఏడుస్తోంది.

వీధిలో రెండు మూడు కుక్కలు మొరుగుతున్నాయి. సుబ్బులు, నారాయణ సినీమాకి బయలుదేరారు...వీధిలో నిలబడ్డారు. గిరిజ తలుపు వేసుకుంది. నేను పక్క సందులోకి తప్పుకున్నా..

పరిస్థితులు చాలావరకు వచ్చాయన్నమాట... గిరిజ...చూసి చూసి ఎన్నాళ్లకీ, నేను రాకపోతే ఏమని అడుతోందో..ఏం చేస్తాను...ఏంచెయ్యను.

తలుపు తట్టాను "గిరిజా" లోపలినుంచి వెక్కి వెక్కి ఏడ్చే ఏడుపు మాత్రం, వినపడుతోంది.

"గిరిజా" కుక్కలు మళ్ళీ "భోంయి"మన్నాయి. తలుపు తెరచుకుంది. ఒక్కసారిగా లోపలికి గెంతి మళ్ళీ గడియవేసాను.

గిరిజ ఆశ్చర్యపడింది — ఒక్కసారిగా ఏడుస్తూ కావలించుకుని... చెప్పే మాటలుకూడా సరిగా పైకి రావటంలేదు.

"తొందరగా బయలుదేరు. వెళ్ళి పోదాం."

వెనకనే నడుస్తోంది...ఇల్లు అ విధంగానే వదిలేసాం. స్టేషనులో, కనుక్కుంటే రైలు వెళ్ళిపోయిందట. తెల్లవారితేగాని మళ్ళీ రైలు లేదు... గిరిజ అంటోంది..."ఈ రాత్రికి సీతానగరం పోదాం...రేపటి విషయం ఆలోచించుకోవచ్చు.

జట్కా పోతోంది...గిరిజ చీకట్లో యింకా పట్టణాన్ని భయంతో చూస్తోనే ఉంది...

కార్టూన్ కథ:

# జంతు సంగ్రామం

"మహేశ్వర్"

ఒకానొక అడివి చివర్న ఏనుగు, గాడిద, కుక్క సమావేశ మౌతాయ్.

ఏనుగు:—మీ అందరికన్నా నేనే బలమైనదాన్ని.

కుక్క:—మీ అందరికన్నా నేనే బుద్ధిమంతురాల్ని.

గాడిద:—ఓ! కుక్క బుద్ధి చెప్పేదేమిటి ?

ఏనుగు:—ఈ గాడిదమాటలు కట్టిపెట్టు—

గాడిద:—ఈ బుల్ డాగ్ నంటే నీ కెందుకు కోపం ?

ఏనుగు:—రాజగజాన్ని !! ఈ శునకముని మా అడివికి ప్రెసిడెంటు—

గా:-ఏ చెట్టులేని ఊళ్లో ఆవదం చెట్టే గొప్పది !!

ఏనుగు:—షటప్ డాంకీ — !

గాడిద:—గజరాజులు కృతిమించి పోతున్నారు—

కుక్క:—డియర్ బ్రదర్స్ — ఎందుకు మీకీ వివాదాలు.

ఏనుగు:—ప్రెసిడెంట్ బుల్ డాగ్-రైడప్— వెధవ గాడిదను తరిమివేదాం—

(ఏనుగు తొండం చాపుతుంది. కుక్క ఏనుగు మీద కూచుంటుంది ఠీవిగా తోక ఎత్తుకుని)

◆ ◆ ◆

గాడిద, నక్క, పిల్లి పిల్ల, ఒకనాడు సమావేశ మౌతాయ్.

గాడిద:—ఊరకుక్క గజారోహణం, ప్రెసిడెంట్ హోదా — కన్నూ మిన్నూ కానలేదు.

నక్క:—అదేదో మహా పదవిలా చూస్తోంది — డర్టీ డాగ్ — కాకులు పొడిచినట్టు నలుగురూ పొడిచేస్తారు—

పిల్లి పిల్ల:—గజరాజుకి నిర్ణయా నిర్ణయాలు తెలీదు ఏ కుళ్ళు జంతు ఒచ్చినా మొహాన ఎక్కించుకుంటుంది.

గాడిద:—శునక పతనానికి దారి చూడాలి.

నక్క:—రాజగజ పతనమే శునక పతనానికి మూలమౌతుంది. మృగరాజు సింహం ప్రవేశించి :

"పాడు మృగాలు — కుక్క జట్టీలు — ఒక సంస్థనీ తిన్నగా నడవనివ్వరు — జాత్యాభిమానం ఆత్మ గౌరవం చంపుకుని ఇంత నీచంగా బహిరంగంగా తలలు పగలకొట్టుకుంటున్నారు ఛీ! ఛీ!"